


2 లో

డాక్టర్ రంగారావు ను పరామర్శించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

జులై : 31 బుధవారం సంపుటి : 28 సంచిక : 182


# తప్పు చేశారు... తప్పించుకు పోయారు..?




## టీఏ లా మజాకానా!!

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

ఉపాధి హామీ పథకం టీఏ లు కింగ్ మేకర్ లుగా అవతారమెత్తారు. మండలంలో పనిచేసే టీఏ లు ఒక తాటిపై ఉంటే ఇక ఆ మండలంలో ఉపాధి హామీ పథకం పనులు చెప్పనవసరం లేదు. రాజకీయ అండదండలతో కొందరు మండలాన్నే తమ గుప్పిట్లో పెట్టుకొని ఎపీఓ ను,ఎపీడీ ని సైతం నియంత్రణ చేస్తుంటారు. మార్కాపురం డివిజన్ పరిధిలో కొన్ని మండలాల్లో టీఏ లదే రాజ్యం. త్రిపురాంతకం మండలం లోని మెటల్ రోడ్డు నిర్మాణంలో టీఏ ల చేతి వాటం అంతా ఇంతా కాదు. చేయాల్సిన తప్పులను చేసేసి, ఇపుడు తాపీగా బదిలీ చేయించుకుని వెళ్లి పోయారు. మెటల్ రోడ్డు నిర్మాణం, ఇతర పనులపై ప్రస్తుతం ఆడిటింగ్ జరుగుతుంది. ఈ ఆడిటింగ్ లో బయటపడే తప్పులకు ఎవరు బాధ్యత వహిస్తారు?. ఇక ఇదే ఉపాధి హామీ పథకం లో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులను 10 సంవత్సరాల కాంటాక్ట్ బేసిక్ కింద సెట్ చేస్తామని హామీ ఇస్తూ,ఎపీడీ కార్యాలయంసిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. ఒక్కొక్క ఉద్యోగి వద్ద నుండి 10 వేల రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తోంది.ఇలా సుమారు 30 మంది ఉద్యోగులు మొక్కులు తీర్చుకున్నారు అని సమాచారం. మరి ఉన్నతాధికారులు ఈ తతంగం పై ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!.


# అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేస్తే చర్యలు తప్పవు

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- పల్నాడు జిల్లాలో అటవీశాఖ ఉద్యోగులపై స్మగ్లర్ల దాడి
- ఇద్దరు అధికారులకు గాయాలు
- ఘటనను తీవ్రంగా ఖండించిన పవన్ కల్యాణ్



(అగ్ని న్యూస్, అమరావతి) వన్యప్రాణులను అక్రమ రవాణా చేసినా, అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేసినా చర్యలు తప్పవని ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు ఎక్కడ జరిగినా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విజయపురి సౌత్ రేంజిలో అటవీ ఉద్యోగులపై దాడిఘటన పట్ల పవన్ తీవ్రంగా స్పందించారు. ఈ దాడిని ఖండిస్తున్నట్టు తెలిపారు.దీనిపై ఆయన పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడారు. వన్యప్రాణుల అక్రమ రవాణాదారుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముందని తెలిపారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల వద్ద జంతువుల అక్రమ రవాణాదారులు అటవీశాఖ సిబ్బందిపై దాడి చేసి గాయపర్చడం తెలిసిందే. స్మగ్లర్ల దాడిలో రేంజి ఆఫీసర్ సత్యనారాయణరెడ్డి, బీట్ ఆఫీసర్ మహేశ్ బాబులకు గాయాలయ్యాయి.కాగా,జంతువుల స్మగ్లర్లు అందరూ ఒకే కుటుంబానికి చెందినవారని తెలుస్తోంది.

# శ్రీశైలం లో ఏడు గేట్లు ఎత్తివేత



- కోలాహలంగా డ్యాం పరిసరాలు
- రాత్రి వేళ విద్యుత్ దీపాల వెలుగులు



అగ్ని న్యూస్, శ్రీశైలం: శ్రీశైలంజలాశయం వరద నీటితో తొణకిసలాడుతుంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టు నుండి నీరు వస్తుండడంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. మంగళవారం సాయంత్రం అధికారులు 7 గేట్లను ఎత్తివేసి నీటిని నాగార్జున సాగర్ కు పంపించారు.సోమవారం తొలుత మూడుగేట్లు ఎత్తిన అధికారులు, సోమవారం రాత్రికి భారీగా నీరు చేరడంతో మంగళవారం ఉదయం మరో రెండు గేట్లు ఎత్తి నీటిని వదిలారు. పై నుండి వరద ప్రవాహం ఉధృతంగా ఉండడంతో మంగళవారం సాయంత్రానికి 7 గేట్లను ఎత్తివేసి నీటిని సాగర్ కు తరలించారు. 2 లో

## డాక్టర్ రంగారావు ను పరామర్శించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,గిద్దలూరు: ఒంగోలు జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదానికి గురై కర్నూలు పట్టణంలోని మెడికోవర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డాక్టర్ బివి రంగారావు ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారితో పాటు గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, చేరెడ్డి జయరామి రెడ్డి, పాముల విజయ భాస్కర రావు, పిడతల రమేష్ రెడ్డి, మహానంది యాదవ్, మండ్ల శేఖర్, దేశబోయిన వెంకట రాజు తదితరులు పరామర్శించారు.

## శ్రీశైలం లో ఏడు గేట్లు ఎత్తివేత

**మొదటి పేజీ తరువాయి**

7 గేట్లు ఎత్తడం తో శ్రీశైలం డ్యాం వద్ద నీటి ప్రవాహం అద్భుతంగా దర్శనమిచ్చింది. నీటి నురగలను, ఏడు గేట్ల ద్వారా వస్తున్న నీటి దృశ్యాలను చూసేందుకు పర్యాటకులు తరలివచ్చారు. రాత్రి వేళలో విద్యుత్ దీపాలతో శ్రీశైలం డ్యాం నయనానందకరంగా మారింది. శ్రీశైలం నుండి వస్తున్న జలాలతో నాగార్జునసాగర్ నీటిమట్టం కూడా పెరుగుతుంది. మరో నాలుగు రోజులు ఇలానేప్రవాహం ఉంటే సాగర్ నిండే పరిస్థితి కూడా ఉందని అధికారులు తెలిపారు.

## ప్రతి కొనుగోలు కు బిల్లు ఇవ్వాలి



**- మండల వ్యవసాయ అధికారి**

అగ్ని న్యూస్,దోర్నాల: మండలంలోని నవత ట్రాన్స్ పోర్ట్ పార్సిల్ ఆఫీస్ నందు మంగళవారం వ్యవసాయ అధికారి డి. హరిజవహర్ లాల్ నాయక్ తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు లకు సంబంధించిన బిల్లులను పరిశీలించి, ఏ ఏ డీలర్స్ కి గత నెల రోజులనుండి వచ్చిన సరుకు వివరాలను తనిఖీ చేయడం జరిగింది. రైతులు విత్తనాలు ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులను తప్పనిసరిగా ఇవ్వాలని దుకాణ దారులకు చెప్పడము జరిగింది.అదేవిధంగా పి.డి.సి.సి. బ్యాంకు వారికీ మండలంలోని కౌలు రైతుల జాబితాను ఇచ్చి వారికీ క్రాప్ లోన్స్ ఇచ్చేలా చూడాలని బ్యాంకు మేనేజర్ ను మండల వ్యవసాయ అధికారి తెలిపారు.



## 2న జగదాంబ అమ్మవారికి శాకంబరీ అలంకారం

అగ్ని న్యూస్,మార్కాపురం: జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి దేవస్థానంలో వెలసియున్న శ్రీ జగదాంబ అమ్మవారికి మార్కండేశ్వర స్వామి వార్లకు ఆషాఢ మాస సందర్భంగా ఆషాఢ బహుళ త్రయోదశి శుక్రవారము మాసశివరాత్రి రోజున అమ్మ వారికి శాకంబరి అలంకారం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి ఈ. చెన్నకేశవరెడ్డి తెలిపారు. ఈ ఆషాఢ మాసములో అమ్మ వారికి శాకంభరి పూజ చేసుకొనుట ద్వారా పాడి, పంటలు, వర్షములు సమృద్ధి గా కలిగి గ్రామం సస్యశ్యామలంగా వృద్ధి చేందుతుందని కావున భక్తులు అందరు అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తులు అమ్మవారి అలంకరణ కొరకు మీకు తలచిన కాయ కూరగాయలు సమర్పించ దలచిన భక్తులు గురువారము సాయంత్రం 4 గంటలకు దేవస్థానము నందు అందచేయాలని ఈ ఓ తెలిపారు. మరిన్ని వివరాలకు అర్చకులు ఆర్. వరుణ్ తేజ శర్మ 9010927808, 8555899032 ను సంప్రదించాలని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




## వేములకోట లో డెంగ్యూ అవగాహన ర్యాలీ

అగ్ని న్యూస్,మార్కాపురం: డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా మంగళవారం మండలం లోని వేములకోట గ్రామం నందు డెంగ్యూ అవగాహన ర్యాలీ సదస్సును మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు ఆర్ నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర రెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు , డెంగ్యూ నివారణ కు తీసుకోవలసిన జాగ్రతలు దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు తొడుక్కోవాలని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పి అరుణకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని, చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీటి కాల్వలో దోమలు పెరగకుండా ఉండాలంటే కిరోసిన్ ను నీటి నిల్వలమీద చల్లడంగానీ, మలాతీయాన్ ఆయిల్ ను పిచికారి చేయడంద్వారా దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని తెలిపారు. డెంగ్యూ జ్వరానికి సరియైన పద్ధతిలో తొందరగా చికిత్స తీసుకోవడం ద్వారా మరణాలను నివారించు కోవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం స్వర్ణలత, ఎం.ఎల్ హెచ్ పి ప్రత్యూష, వెల్ఫేర్ అసిస్టెంట్ రమణారెడ్డి, మహిళ పోలీస్ నవిత, సౌజన్య అంగన్వాడి టీచర్లు జయలక్ష్మి,రాములు,సరిత, సరళ ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# హాస్పిటల్ ను తనిఖీ చేసిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు పట్టణ వైద్యాశాలను బీజేపీ నాయకులు మంగళ వారం తనిఖీ చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయు లు ఆధ్వర్యంలో హాస్పిటల్ ను సందర్శించి హాస్పిటల్ కు వస్తున్న రోగులకు అందు తున్న సౌకర్యాలను,మెడిసిన్, ఓ పీ లను అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతే కాకుండా అక్కడ ఉన్న పరికరాలను పరిశీలించారు.డాక్టర్ ల ద్వారా కొన్ని సమస్య లను ముఖ్యంగా వాటర్ సప్లయ్ లేదని,ప్రస్తుతం ఓ పీ లు పెరుగుతున్నందున మం దుల కొరత ఉందని కావున మందుల ఇండెంట్ పెంచవలసిన అవసరం ఉందని, హాస్పిటల్ ప్రహరీ గోడను నిర్మాణం అవసరం ఉంది అని,రాత్రి వేళల లో మందు బాబుల బెడద ఉంది అని,కరెంట్ పోతే ఇన్వర్టర్ అవసరం ఉంది అని ఆయుష్మా న్ భారత్ నిర్మించిన హాస్పిటల్ కు వై యస్ ఆర్ హాస్పిటల్ అని పేరు ఏర్పాటు చే శారు. వెంటనే హాస్పిటల్ పేరు మార్చాలని కావున ఈ సమస్యల పరిష్కారం కోసం డీఎంఎచ్ ఓ, ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకోవాలి అని భారతీయ జనతా పార్టీ త రుపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమం లో జిల్లా ఓ బి సిమోర్చా ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,జిల్లా ఓ బి సి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రము,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# పట్టు వస్త్రాల కొనుగోలుపై కేంద్ర సిల్క్ బోర్డు ప్రత్యేక అవగాహన సదస్సు






అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టు వస్త్రాలను కొనుగోలు చేయడంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ కేంద్ర సిల్క్ బోర్డు వారి సిల్క్ మార్క్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాల డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షతన ని ర్వహించిన ప్రత్యేక సదస్సులో సిల్క్ బోర్డు ఫీల్డ్ అసిస్టెంట్ అలీ జిన్నా, వైపిఎం రఘుపతి ముఖ్య అతిథులుగా హాజరై పట్టు వస్త్రాలను కొనడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివిధ రకాల పట్టు దారాలు గుర్తించే విధానం పై తగు సూచన లు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ అలీ జిన్నా మాట్లాడుతూ అసలైన పట్టును గుర్తించి వస్త్రాలు కొన్నప్పుడే పట్టు రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వేల గిరిజన కుటుంబాలకు సరైన ఉపాధి దొరుకుతుందని మన దేశ సంప్రదాయ పట్టు ను భవిష్యత్తు తరాలకు అందించవచ్చునని ప్రపంచవ్యాప్తంగా భారతదేశం పట్టుకు మంచి విలువ ఉందని విద్యార్థులు ఈ విషయాలను గుర్తించి సరైన పట్టు వస్త్రాలను కొనడంలో జాగ్రత్త వహించాలని అలీ జిన్నా తెలిపారు. వై పి ఎం ర ఘుపతి నకిలీ మరియు అసలు పట్టును గుర్తించే శాస్త్రీయ విధానాలను ప్రయోగపూర్వకంగా విద్యార్థులతో నేరుగా చే యించి నిరూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తో పాటు వైస్ ప్రిన్సి పల్ పి శ్రీధర్ కుమార్, క్యాంపస్ మరియు రిక్రూట్మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె పవన్ కుమార్, పరిశోధ న విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శేషు కుమార్, కంప్యూటర్ సైన్స్ ఉపన్యాసకులు పి మురళి, తెలుగు ఉపన్యాస కులు డి వినోద్, అకాడమీ ఇన్చార్జ్ డాక్టర్ పి ఆర్ కె ప్రసాద్, బీసీడీఈ సమన్వయకర్త ఎం వి రాఘవేంద్ర, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



# మానవుల అక్రమ రవాణా ముఠాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

అగ్ని న్యూస్,మార్కాపురం: మానవ అక్రమ రవాణా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంఘం మార్కాపురం వారి ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాది పి రామచంద్ర విద్యార్థి నులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మానవ శరీరంలోని అవయవాలను అమ్ముకొనే, వె ట్టి చాకిరి నిమిత్తం మానవులను అక్రమంగా రవాణా చేసే గ్యాంగ్స్ సమాజంలో ఉ న్నాయని స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకవేళ అలాంటివారు తారసప డితే సంబంధిత పోలీసు స్టేషన్ కు, తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని సూచి ంచారు. న్యాయవాది కడియం రామయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో వి ద్యాభ్యాసాన్ని అభ్యసించడం ద్వారా తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని, అవస రం లేని విషయాలలో ఇన్వాల్వ్ కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశా ల కరస్పాండెంట్ ఎన్ సావిత్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో ... అమ్మ పేరిట మొక్క కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు బీజేపీ మైనారిటీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడె ంట్ షేక్ షబానా ఆధ్వర్యంలో అమ్మ పేరిట మొక్క కార్యక్రమం ఎస్సీబీసీ కాలనీ లోని గవర్నమెంట్ స్కూల్ లో మం గళవారం నిర్వహించారు. మొక్కలు నాటిన అనంతరం షబానా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక్క మొక్క నాటి మన భారతమాతను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మైనారిటీ మోర్చా స్టేట్ ప్రెసిడెంట్ షేక్ షబానా, మార్కాపురం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ కృష్ణా రావు, స్కూల్ ప్రిన్స్ పల్ , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు .

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సైబర్ నేరాలు, హెల్మెట్, సి సి కెమెరాలపై అవగాహన



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మునగపాడు గ్రామ ప్రజలకు మంగళవారం ఎస్ఐ మాధవరావు హెల్మెట్, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల పై అవగాహన కల్పించారు. ఇటీవల సైబర్ నేరాలు అధికమయ్యాయని ఓటీపీ మోసాలతో పాటు బంపర్ డ్రా గెలుచుకున్నారని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్లు చేసి మోసగిస్తున్నారని వీటి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని ప్రజలకు ఎస్సై తెలిపారు. ప్రతి వ్యాపారస్తుడు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

## అవ్వ...తాత లకు ఇంటి వద్దకే పెన్షన్

**- ఎంపీడీవో**



అగ్ని న్యూస్, కొమరోలు: మండలం లోని అన్ని పంచాయితీలలో జులై మాసానికి సంబందించిన ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ ఆగష్టు ఒకటో తేదీన ఉదయం 6గంటల నుండి సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చిఇస్తారని ఎంపిడిఓ నరసింహారావు పత్రికా పకటనలో తెలిపా. మండలంలో మొత్తం 5662 పెన్షన్ లకు గాను 2,45,06,500 రూపాయలు సచివాలయ సిబ్బంది పంపిణి చేస్తారు కాబట్టి అవ్వా, తాతలకు, వికలాంగులకు, వితంతువులు అందరూ ఇంటివద్దనే ఉండి సచివాలయ సిబ్బంది సహకరించాలని కోరారు.



## మాదక ద్రవ్యాల పట్ల జాగ్రత్తగా మసలుకోవాలి

అగ్ని న్యూస్, గిద్దలూరు: ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నల్సా వారి మాదక ద్రవ్యాల దుర్వినియోగ బాధితులు మరియు డ్రగ్స్ ముప్పు నిర్మూలన స్కీమ్ ప్రకారం గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సాయి చైతన్య డిగ్రీ కాలేజ్ నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది మోడి. పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ ప్రకారం మనకు లభించిన స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోకుండా సక్రమ మార్గంలో పయనించి బంగారు భవిష్యత్తును ఏర్పరచు కోవాలని హితవు పలికారు. మంచిని మాత్రమే గ్రహించి చెడు జోలికి పోకూడదని తెలిపారు. సంఘ వ్యతిరేక శక్తులు వారి స్వార్థం కోసం మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా మసలుకోవాలని తెలియజేశారు. ప్రతి మనిషి పరిధిలోకి లోబడి ప్రవర్తించాలని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ చట్టం, ఉచిత న్యాయ సేవ, నిర్బంధ ఉచిత విద్య, మొదలగు చట్టాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో న్యాయవాది ఎంఎ. రైడర్ బాబు మాట్లాడుతూ ఈ మానవ అక్రమ రవాణా, డ్రగ్స్ ముప్పు ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని తెలిపారు. ఒకసారి పోలీస్ రికార్డుల్లో పేరు ఎక్కితే భవిష్యత్తు కష్టంగా మారుతుందని, ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని తెలియజేశారు. మనిషి ఆలోచన శక్తిని, శరీరంపై పట్టును పోగొట్టి మనిషిని పిచ్చివాడిగా మారేట్టు చేస్తాయని, కావున వీటి నుండి మన కుటుంబాన్ని మరియు మన సమాజమును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ కరస్పాండెంట్ జి. రంగస్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎంతో జాగరుకతతో మసలుకోవాలని అన్నారు. చదువుపై దృష్టి సారించి మంచి క్రమశిక్షణతో బంగారు భవిష్యత్తును ఏర్పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, డిగ్రీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణ పై సమీక్ష నిర్వహించిన ఇన్చార్జి ఎరిక్షన్ బాబు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గంలో పశు సంవర్ధక వ్యవస్థపై, పాడి పశు సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, మిని గోకులాలపై క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మిని గోకులాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో లబ్ధిదారుల వివరాలను పొందుపరిచలని, అర్హులైన వారిని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)